ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు

–అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి
–కేంద్ర,సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్,కవాతు

ధర్మపురి ఏప్రిల్ 12(వుదయం విలేకరి):పట్టణ కేంద్రంలో శుక్రవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పట్టణంలో కేంద్ర, సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్,కవాతు ను పోలీస్ స్టేషన్ నుండి అడిషనల్ ఎస్పీ భీం రావు జెండా ఊపి ప్రారంభించారు.గాంధీ, నంది,అంబేత్కర్ చౌరస్తా మీదుగా ఎస్ హెచ్ గార్డెన్స్ వరకు సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు.ఈ సంద ర్భంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణం లో స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశా న్ని కల్పించడం ఎలాంటి అసాంఘి క కార్యకలాపాలకు,శాంతి భద్రత లకు ఎవరు కూడా విఘాతం కలిగించకూడదని,ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు ,సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకోవడంలో ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిం చామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎస్బి డీఎస్పీ రవీంద్ర కుమార్,ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి, ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్,సిఐఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ యోగేందర్ సింగ్,ఆర్ఐ వేణు,గొల్లపల్లి ఎస్సై సతీష్, వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్, బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి, ఆర్ఎస్ఐలు,ఏఆర్ సిబ్బంది మరియు సిఐఎస్ఎఫ్ సిబ్బంది 40 మంది డిస్ట్రిక్ట్ గార్డ్స్,30 మంది ధర్మపురి సర్కిల్ పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

చెంచు పెంటల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ఉదయ్ కుమార్...

అచ్చంపేట2024 ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...త్వరలో జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం కలెక్టర్ పర్యటిస్తూ అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల, అమ్రాబాద్ మండలాల్లోని ఫరహాబాద్, కుడిచింతల బయలు, సార్లపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.
తాగునీరు, ఫర్నీచర్, మరుగుదొడ్లు సమకూర్చాలన్నారు.
చెంచుపెంటల్లోమొదటిసారి గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేలా వసతులను కల్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట అధికారులు తదితరులు ఉన్నారు.

కమీషనరేట్ స్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహణ

. కమీషనరేట్ కంప్లెయింట్ సెల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి . కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్.

కరీంనగర్, ఏప్రిల్12(వుదయం ప్రతినిధి)కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు శుక్రవారం నాడు కమిషనరేటులోని అన్ని విభాగాల అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ నేరసమీక్ష సమావేశంతో పాటుగా, రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు.చెక్ పోస్టులు పనితీరుపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.
శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే సంఘ విద్రోహ వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండ్ ఓవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండ్ ఓవర్ చేయాలన్నారు.
ఫ్లాగ్ మార్చ్ సమయాల్లో ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే జరిగే పరిణామాలను వివరించే సమావేశాల్లో ఆయా ప్రాంతాల్లో వుండే ట్రబుల్ మొంగెర్స్ ని ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలన్నిటిని సంబంధిత స్టేషన్ల అధికారులు స్వయంగా పరిశీలించాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలన్నారు.
"సీసీసీ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి క్వాలిటీ డిస్పోస్ చేయాలన్నారు.
కమీషనరేట్ కంప్లైంట్ సెల్ ద్వారా పోలీస్ స్టేషన్ లకు పంపించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని, పరిష్కారం అయ్యే సమస్యల పట్ల నాణ్యమైన విచారణ జరిపి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.
"పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి.''కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని , అధికారులందరికీ అవగాహనా కల్పించారు. ఎటువంటి ఉల్లంఘనైనాసరే సంబంధిత సెక్షన్ల ఆధారంగా కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఏ లక్ష్మీ నారాయణ, ఏసీపీ లు (శ్రీనివాస్ (సి.ఎస్.బి), నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్ జీ, మాధవి, విజయ్ కుమార్, వేణుగోపాల్, కాశయ్య లతో పాటుగా ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పిడుగు పడి మహిళ మృతి

అచ్చంపేట2024 ఏప్రిల్12 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని తాడురు గ్రామానికి చెందిన శ్యామల(30) శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పిడుగు పాటుకు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఉరివేసుకొని దంపతుల ఆత్మా హత్య

హైదరాబాద్,ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి): : మహబూబాబాద్ లో గత నెల తమ ఇద్దరు కూతుళ్లను చంపేశారని భావిస్తున్న దంపతులు ఉరేసుకున్నారు. అడవిలో వారి మృత దేహాలు వేలాడుతూ లభించాయి. ఆ దంపతులను కందగట్ల అనిల్, దేవి లుగా గుర్తించారు. వారు తమ కూతుళ్లను మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో గత నెల చంపేశారని భావిస్తున్నారు.మూడేళ్ల లోహిత, పదకొండేళ్ల జషితలకు పాలలో విషం కలిపి మార్చిలో చంపేశారని సమాచారం. వారు చనిపోయిన ప్రదేశంలో పోలీసులకు కీటకనాశిని మందు కలిపిన పాల బాటిల్ దొరికింది. వారిని చంపిది వారి తల్లిదండ్రులేనని అనుమానిస్తున్నారు. అనిల్ తండ్రి వెంకన్న ఇరుగుపొరుగుకు తెలుపగా వారు తలుపులు పగుల గొట్టి ఇద్దరు పిల్లలు చనిపోయి ఉండడాన్ని కనుగొన్నారు. అప్పటి నుంచి అనిల్, దేవి కనిపించకుండా పోయారు. కాగా గురువారం అనిల్, దేవి అడగుట్ట మండలంలోని అటవీ ప్రాంతంలో ఉరేసుకుని వేలాడుతూ కనిపించారు. పోలీసులు కేస్ ను బుక్ చేసి దర్యాప్తు చేపట్టారు.

కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

హైదరాబాద్ ఏప్రిల్ 12 ( )బీతెలంగాణలో బిజెపిని నిలువరించేందుకు కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్రంలోని 17 సీట్లను 10 కాంగ్రెస్, 01 ఎంఐఎం, 06 బీఆర్ఎస్ పంచుకున్నట్లుగా స్పష్టంగా కనపడుతోందన్నారు. అందుకే ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ప్రచారంలో వట్టీవట్టనట్లుగా, ముట్టీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ పార్టీలు ఎన్ని నాటకాలాడినా బిజెపి గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఇవాళ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ల చీకటి ఒప్పందాన్ని ఎండగట్టారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన, లిక్కర్ కేసులో కవిత అరెస్టు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి వెలుగులోకి రావడం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అనేక మంది పెద్దల హస్తం ఉందని వార్తలు బయటకు వచ్చిన తర్వాత.. రాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు సంభవించాయన్నారు. మరోవైపు దేశంలో బిజెపి గెలుపును ఆపలేరని, బిజెపికి సొంతంగా 370 వరకు సీట్లు వస్తాయని పలు సర్వేలు వెల్లడించాయి. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి 11 నుంచి 12 స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడవుతోంది. ప్రజల నుంచి స్పందన వస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ నం.1 కాబోతోంది. ప్రశాంత్ కిషోర్ కూడా ఇదే చెప్పారు. ఈ ఘటనల తర్వాత అసలు రాజకీయాలు తెలంగాణ రాష్ట్రంలో మొదలయ్యాయని అన్నారు.ఒకవైపు భారతదేశంలో %×.చీ.ణ.×ూ% అని చెప్పుకుంటూ ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి అనేక రాష్ట్రాల్లో సీట్ల ఒప్పందాలు కుదుర్చుకుని, బిజెపిని నిలువరించేలా వ్యవహరిస్తున్నారు. %×.చీ.ణ.×ూ% లో చాలా రాష్ట్రాల్లో సీపీఎం, సీపీఐ వంటి కమ్యూనిస్టు పార్టీలూ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం %×.చీ.ణ.×ూ% లో అధికారికంగా ఏ ఏ పార్టీలు ఉన్నాయో అనే విషయాన్ని ఇంతవరకు రేవంత్ రెడ్డి వెల్లడించలేదన్నారు.బిజెపిని నిలువరించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, టీజేఎస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని, నీట్ల పంపకాలు జరుపుకున్నట్లుగా స్పష్టంగా తెలుస్తోందన్నారు.పార్లమెంటు ఎన్నికల కోసం బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటిస్తే.. ఆ అభ్యర్థి పార్టీ నుంచి విరమించుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మారారు. మరోచోట బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో కూడా దిగలేదు. ఇంకోచోట అభ్యర్థిని ప్రకటించినా కనీసం ప్రజలను కలవడం లేదన్నారు.ఇంకా అధికారికంగా 2 సీట్లు ప్రకటించాల్సి ఉంది. కాని, నడుస్తున్న చరిత్ర.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నడిపిస్తున్నట్లుగా కనిపిస్తోందన్న అనుమానం వ్యక్తం చేసారు. లిక్కర్ కేసులో కవిత అరెస్టు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధాన్ని మరింతగా పెంచిపోషిస్తోంది. దీనికి అనుసంధానకర్తగా ఎంఐఎం వ్యవహరిస్తోంది. ఆ రెండు పార్టీలను ఎంఐఎం కలిపి నడిపిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నడిపిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ కు చెందిన శాసనసభ్యులు... పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల సీట్లను డిస్ క్వాలిఫై చేయాలని స్పీకర్ ను కలుస్తామంటే టైం ఇవ్వడం లేదని మాట్లాడడం నవ్వులాటలా ఉందని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలి శాసనసభ, రెండో శాసనసభలను లోతుగా పరిశీలిస్తే.. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బీఆర్ఎస్ పార్టీలో విలీనమైంది. తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ బీఆర్ఎస్ లో విలీనమైంది. అప్పుడు కూడా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను డిస్ క్వాలిఫై చేయాలని మూకుమ్మడిగా లేఖలు సమర్పించారు. నోటీసులు ఇచ్చారు. మూకుమ్మడిగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బీఆర్ఎస్ పార్టీలో విలీనమైంది. తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ బీఆర్ఎస్ లో విలీనమైంది. నేడు అదే వ్యవహారంలా కనపడుతోంది. దీని వెనుక కారణం.. బిజెపి పార్టీని నిలువరించి గెలుపును అడ్డుకోవాలనే కుట్ర. మరో కారణం కుంగిన కాళేశ్వరం పిల్లర్లు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బయటపడుతున్న విషయాలన్నారు.ఈ విషయాలు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని తెలియజేస్తోంది. కాంగ్రెస్ కు చెందిన ఓ మంత్రి మాట్లాడుతూ.. పదేండ్ల వరకు ఆయనే ముఖ్యమంత్రి అంటున్నారు. మరో నాయకుడు ముఖ్యమంత్రిని సమర్థించడం కొంతమందికి నచ్చడం లేదని మరో సీనియర్ నాయకుడు మాట్లాడని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పరిశీలిస్తే తరచుగా ముఖ్యమంత్రులను మార్చడం, తొలగించడం.. అధికార మార్పిడికి నిర్ణయాలు చేయడం చరిత్ర చెబుతోందని అన్నారు.

తండ్రిని హతమార్చిన తనయుడు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ అల్లురిసీతరామరాజునగర్, రామకృష్ణాపూర్ లో ఉంటున్నాడు.మృతుడు మద్యానికి బానిసై ఎప్పుడు ఇంట్లో వాళ్ళతో గొడవ పడుతూ ఉండేవాడు, ఈ గొడవల కారణంగానే పెద్ద భార్య మృతునికి దూరంగా ఉంటుంది అలాగే కొడుకు రాకేష్ కోడలు అంజలితో గొడవపడేవాడు ఈ గొడవల వలన రాకేష్ కు కోపం వచ్చేది ఎప్పుడో ఒకసారి తన నాన్నను చంపాలని నిర్ణయించుకొని సమయం కోసం ఎదురు చూస్తూ ఉండగా, రాకేష్ యొక్క సెల్ ఫోన్ పోయినందున మృతుని యొక్క సెల్ ఫోన్ వాడుతున్నాడు ఇదే క్రమంలో నిన్న అనగా తేదీ 11-4-2024 రోజున రాకేష్, రాకేష్ భార్య అంజలి తో కలిసి మృత్తుడు అల్లురిసీతరామరాజునగర్, రామకృష్ణాపూర్ లో ఉంటున్నాడు.మృతుడు మద్యానికి బానిసై ఎప్పుడు ఇంట్లో వాళ్ళతో గొడవ పడుతూ ఉండేవాడు, ఈ గొడవల కారణంగానే పెద్ద భార్య మృతునికి దూరంగా ఉంటుంది అలాగే కొడుకు రాకేష్ కోడలు అంజలితో గొడవపడేవాడు ఈ గొడవల వలన రాకేష్ కు కోపం వచ్చేది ఎప్పుడో ఒకసారి తన నాన్నను చంపాలని నిర్ణయించుకొని సమయం కోసం ఎదురు చూస్తూ ఉండగా, రాకేష్ యొక్క సెల్ ఫోన్ పోయినందున మృతుని యొక్క సెల్ ఫోన్ వాడుతున్నాడు ఇదే క్రమంలో నిన్న అనగా తేదీ 11-4-2024 రోజున రాత్రి అందాజ రాత్రి 8:00 గంటలకు మృతుడు రాయమల్లు తన కొడుకు రాకేష్ తో నా ఫోన్ ఎందుకు వాడుకుంటున్నావు నా ఫోన్ నాకు ఇవ్వు అని రాకేష్ తో గొడవ పడి, రాకేష్ ని కొట్టడం వల్ల రాకేష్ కి కోపం వచ్చి రోకలి దుడ్డుతో మృతుడిని తల పైన రెండు మూడు సార్లు బలంగా కొట్టగా రాయమల్లు తల పగిలింది, రాకేష్ అక్కడి నుండి పారిపోయాడు, మృతుడిని భార్య రాజేశ్వరి ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స చేయిస్తుండగా రాయమల్లు రాత్రి 10.30 గంటలకు మృతి చెందాడు.నేరస్తుడు రాకేష్, మృతుడు రాయమల్లుని కొట్టి చంపటానికి వాడిన రోకలి దుడ్డు ను, అలాగే రక్తం అంటిన రాకేశ్ బట్టలను రాకేష్ వద్ద నుండి స్వాదిన పర్చుకున్నామని,నిందితుడిని పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందనీ
సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.

పార్టీల ఎన్నికల వ్యయానికి పగ్గాల్లేవ్!

న్యూఢిల్లీ :దేశంలో ఎన్నికల్లో పోటీ చేయడం అంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారమే. కోట్ల రూపాయల్లో అయ్యే ఖర్చును భరించడం సామాన్యులకు సాధ్యం కాదు. ప్రతి సారి ఎన్నికల వ్యయం పెరగడమే తప్ప తగ్గిన దాఖలాలు లేవు. ఎన్నికల కమిషన్ అందజేసిన సమాచారం ప్రకారం 2013-14, 2022-23 మధ్యకాలంలో దేశంలోని రాజకీయ పార్టీలన్నీ కలిపి రూ.15,647 కోట్లు ఖర్చు చేశాయి. ఇది ఇసికి వివిధ పార్టీలు సమర్పించిన లెక్కల్లో చూపిన వ్యయం మాత్రమే. వాస్తవానికి దీనికి అనేక రెట్లు అధికంగా ఖర్చయింది. పోనీ అధికారిక లెక్కలనే తీసుకున్నా రాజకీయ పార్టీలన్నీ కలిసి పెట్టిన ఖర్చులో ఒక్క బిజెపి వాటాయే 55 శాతంగా ఉంది. కాంగ్రెస్ 30 శాతం, సిపిఐ (ఎం) ఆరు శాతం ఖర్చుతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. లోక్‌సభ ఎన్నికల్లో డబ్బు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తున్నారు. 2013-14లో అన్ని పార్టీల ఎన్నికల వ్యయంలో బిజెపి వాటా 29 శాతంగా ఉంది. 2014-15 నాటికి వచ్చేసరికి ఇది 48 శాతానికి, 2019-20లో 53 శాతానికి, 2022-23లో 66 శాతానికి చేరుకుంది. ఎన్నికల వ్యయంలో కాంగ్రెస్ వాటా 2013-14లో 58 శాతంగా ఉండగా, 2014-15లో 40 శాతం, 2019-20లో 32 శాతం, 2022-23లో 22 శాతానికి పడిపోయింది.

మీ ఓటు బిజెపిపై వేటు కావాలి

అగర్తల : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని సర్కారును కూకటివేళ్లతో పెకిలించి, ప్రతిపక్ష 'ఇండియా' బ్లాక్‌కు ఓటు వేసి ప్రజాస్వామ్య, లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ప్రజలను కోరారు. అగర్తలలో కాంగ్రెస్ అధ్యక్షుడు, పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గానికి 'ఇండియా' బ్లాక్ తరఫు అభ్యర్థి ఆశిష్ కుమార్ సాహా, అసెంబ్లీ ఉప ఎన్నికల అభ్యర్థి రతన్ దాస్‌లకు అనుకూలంగా జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడారు. పేదరికం, నిరుద్యోగం, పేలవమైన వేతనాలు, విద్య, ఆరోగ్యం ప్రయివేటీకరణ వంటివి దేశంలో ప్రబలంగా ఉన్నాయనీ, అందుకే ప్రస్తుత ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాల్సినవసరం ఉన్నదని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలకు మద్దతుగా ముందుకు రావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ''2023 (అసెంబ్లీ ఎన్నికలు)లో ఏమి జరిగిందో మీరు చూశారా? మీకు పునరావృతం (హింస) కావాలా? మీరు దీన్ని కచ్చితంగా కోరుకోరు. బయటకు వచ్చి మీ ఓటు వేయాలి. మేము మీతో ఉన్నాము. అడ్డుకుంటే రోడ్డుపై కూర్చొని నిరసన తెలపండి. మీరు మీ ఓటు వేయగలిగితే తప్ప, ఇతరులను ఓటు వేయడానికి అనుమతించవద్దు'' అని ఆయన అన్నారు. దక్షిణ జిల్లాలోని బైఖోరాలో జరిగిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో సిపిఎం త్రిపుర కార్యదర్శి జితేంద్ర చౌదరి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడమేనని అన్నారు.